జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

గురువారం, డిసెంబర్ 4, 2025 పేజీలు: 6







## అవినీతి రహిత పరిపాలన వైపు

# అడుగులు

- సమాజం మారాలంటే అవినీతికి శూన్య సహనం అవసరం

-జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ డిసెంబర్ 03**
**( ప్రజా జ్యోతి బ్యూరో )**

ఆంటి-కరప్షన్ వీక్-2025 సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లాలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధం చేసిన ఆంటి-కరప్షన్ అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆవిష్కరించారు.కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, అవినీతిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం, ఉద్యోగులు, ప్రజలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో అవగాహన, నైతిక విలువలు, పారదర్శకత పెరిగినప్పుడు మాత్రమే వ్యవస్థ బలపడుతుం దన్నారు."అవినీతి లేని పాలన ప్రజాస్వామ్యానికి పునాది. అవగాహనే మార్పుకు మొదటి అడుగు" అని కలెక్టర్ పేర్కొన్నారు.ఆంటి-కరప్షన్ బ్యూరో, మహబూబ్‌నగర్ రేంజ్ ఈ వారం వ్యాప్తంగా పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. వీటిలో:అవగాహన ర్యాలీలు, పోస్టర్ల పంపిణీ, ప్రభుత్వ కార్యాలయాల్లో అవుట్‌రీచ్ కార్యక్రమాలు, ఉద్యోగులు, ప్రజలకు అవగాహన సెషన్లు తెలియజేస్తారు. ఈ కార్యక్రమాల ద్వారా అవినీతి చర్యలపై ప్రజల్లో అప్రమత్తత పెంపొందించడం, అవినీతిని సహించని సంస్కృతి నెలకొల్పడం ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్‌కు చెందిన పలువురు అధికారులు, డీఎస్పీ ఆంటి-కరప్షన్ బ్యూరో, సి హెచ్. బాలకృష్ణ, ఇన్స్పెక్టర్లు ఎస్.ఏ. ఖాదర్ జిలాని, పి. లింగస్వామి మరియు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటాలి

## -క్రీడాకారులను అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):**
కెట్ పోటీ రాష్ట్రస్థాయి ఎసీజీఎఫ్ క్రికెట్ పోటీలో ప్రతిభ కనబరుస్తూ జిల్లా జట్టు విన్నర్‌గా నిలవాలని రాష్ట్ర పశు సంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్ 14 క్రికెట్ జట్టు ఈ రోజు నారాయణ పేట జిల్లా మక్తల్ పట్టణం నుంచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరుగనున్న రాష్ట్రస్థాయి క్రీడలకు బయల్దేరి వెళ్లింది. ఈ సందర్భంగా క్రీడాకారులను మంత్రి వాకిటి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ మీకు అవసరమైన సదుపాయాలును కల్పిస్తానని తెలిపారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన కనబరిచి జిల్లాకు పేరు తీసుకొని రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీవై ఎస్‌ఓ వెంకటేష్ శెట్టి, క్రీడా దుస్తుల దాత లక్ష్మీనారాయణ, టీం మేనేజర్‌గా విష్ణువర్ధన్, కోచ్ వలియోద్దీన్ పాల్గొన్నారు




## ఎన్నికల పారదర్శకతే

# లక్ష్యం

రిటర్నింగ్ అధికారులకు కఠిన మార్గదర్శకాలు

- నిష్పాక్షిక విధానాల అమలుకు కలెక్టర్ సూచనలు

2లో



# నిర్వాసితులకు న్యాయం జరిగేదెన్నడో?

-శ్రీశైలం డ్యాం నిర్మాణం శంకుస్థాపన చేసిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నీల సంజీవరెడ్డి

-డ్యామ్ నిర్మాణంలో 117 గ్రామాలు నీటిమొంపు గుర్తై

-98 జీవో ప్రకారం నిర్వాసిత బాధితులకు ఉద్యోగం నష్టపరిహారం

-జటప్రోలు బహిరంగ సభలో ముఖ్యమంత్రి నిర్వాసితులకు ఇచ్చిన మాట ఎక్కడ

-46 మంది నిర్వాసితులు హైకోర్టును ఆశ్రమించగా నిర్వాసితులకు హైకోర్టు 98 జీవో కింద ఉద్యోగాలు జడ్జిమెంట్ తీర్పు

-నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు నిర్వాసితుల ఫైలు





**కొల్లాపూర్ నవంబర్ 25 ప్రజా జ్యోతి**
శ్రీశైలం డ్యాం నిర్మాణం కొరకు నీల సంజీవరెడ్డి శంకుస్థాపన చేసిన శ్రీశైలం డ్యాం నిర్మాణంలో 67 గ్రామాలు నేటి ముంపుకు గురయ్యాయి. 1980లో శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు కారణంగా పూర్వ ఆంధ్ర ప్రదేశ్ లో

-మిగతా 2లో..

# నిర్వాసితులకు న్యాయం జరిగేదెన్నడో?



117 గ్రామాలు మునిగాయి వీటిలో ప్రస్తుతము తెలంగాణ రాష్ట్ర లో మహబూబ్నగర్ జిల్లాలోని 67 గ్రామాలు భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన నిర్వాసితులు 98 జీవో ద్వారా నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వము ఉద్యోగంతో పాటు అవసరమైన వసతులు కల్పిస్తామని హామీలు ఇవ్వడం. సొమ్ము ఒకరిది సోపు ఇంకొకరిది అన్న సామెత మాదిరిగా ఉన్నది 98 జీవో బాధితులది శ్రీశైలం నిర్వాసితుల పోస్టు హెల్పర్ అనే దానిపై నిన్న హైదరాబాదుకు కొంతమంది నిర్వాసితులు వెళ్లారు ఈ. న్. సీ. జల సౌధ ఆఫీసులో నీటిపారుదల ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ పటేల్ ను నిర్వాసితులు కలిశారు. నాగర్ కర్నూల్ 50 పోస్టులు గద్వాల జిల్లాకి 50 పోస్టులు మహబూబ్నగర్ జిల్లాకు 50 పోస్టులు మొత్తం కలిపి 200 పోస్టులు ఉన్నాయి అని మాకు సమాచారం సి.ఈ. నాగేంద్ర వివరించారు మీలో ఎవరైనా పేదరికం ఉన్నవారు ఉంటే మీ యొక్క జిల్లాలో పోస్టులు అప్లై చేసుకోమని సమాధానం చెప్పారు. శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో కింద కేటాయించిన 2000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రభుత్వం మాట ఇచ్చింది ఆ మాట పైన మేము అడుగుతున్నాము 2000 మందికి ఉద్యోగాలు తప్పనిసరిగా కల్పించాలని 98 జీవో బాధితులు అధికారులను కోరారు. 98 జీవో బాధితులు మినిస్టర్లను కలెక్టర్లను ముఖ్యమంత్రి కలవడం జరిగింది కానీ నాటి నుండి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నట్లు 98 జీవో బాధితుల పరిస్థితి.అయితే కర్నూలు జిల్లాకు చెందిన 50 గ్రామాలు మునిగితే అందులో దాదాపు 2500 మందికి నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు లభించింది కానీ పాలమూరు జిల్లాలో 67 గ్రామాలు మునిగిపోయిన అందులో 235 మంది నిర్వాసితులు మాత్రమే ఉపాధి కలిగింది అనంతరం 2014లో మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ ఎంపిక కమిటీ డి ఎస్ సి ని ఏర్పాటు చేశారు జీవో నిబంధన ప్రకారం నిర్వాసితులను ఉద్యోగాలకు దాదాపు 2000 మంది అభ్యర్థులను గుర్తించింది. అందులో భాగంగా నిర్వాసితులను 400 మంది అభ్యర్థులు జిల్లా కలెక్టర్ మరియు ఎస్సీ ఈ కార్యాలయానికి దరఖాస్తులు సమర్పించుకున్నారు ఈ సమస్య పైన నిర్వాసితులు తెలంగాణ సీఎం ప్రగతి భవనం లో జరిగే ప్రజావాణి కి హాజరై ముఖ్యమంత్రికి శ్రీశైలం నిర్వాసితుల సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించారు. 2023లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి 16 సి ఏ డి విభాగం ఓఆర్ తేదీ 10. 2023. సంవత్సరం నుండి నమూనాను 4601/%ంతీశ్రీ/సూ%2/2021. జారీ చేశారు తగిన ధ్రువీకరణ తర్వాత అరుదులైన నిర్వాసితులకు ఉపాధి కల్పించడానికి అవసరమైన చర్యలు ప్రభుత్వ తీసుకున్నది వనపర్తి జోగులాంబ గద్వాల నాగర్ కర్నూల్ మరియు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నిర్వాసితుల కుటుంబాలకు ప్రభుత్వ ఉపాధి కల్పించడం ద్వారా 15-0.14- 1996 సంవత్సరం జీవో ఎంఎస్ నెంబర్ 98. సి.ఎ.డి. డిపార్ట్మెంట్ కింద చేసిన వాగ్దానాలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చుండి. తెలంగాణ ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో బహిరంగ సభలో శ్రీశైలం బాధితుల గురించి మాట్లాడి ఉద్యోగ భద్రతలు కుటుంబ నష్టపరిహారాలు కల్పిస్తామని స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో మంత్రులు హామీ ఇవ్వడం నాటి నుండి నేటి వరకు నిర్వాసితుల సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది. తెలుగు గంగ ప్రాజెక్టు నిర్మాణం కొరకు భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇస్తామని 98 జీవో ప్రకటించి.తేదీ1-1996 సంవత్సరంలో కొంతమందికి జాబులు ఇచ్చి మరి కొంతమందికి కట్ బ్ డేట్ ను అమలు పరిచినారు వారి ఉద్యోగాల కోసం కోర్టుకు ఆశ్రమించగా 98 జీవో ప్రకారం. తేదీ 15-4-1986 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము నిర్వాసితుల గురించి ప్రాజెక్టులు జల విద్యుత్ ప్రాజెక్టులు మరియు డ్యాములు నిర్మాణం కోసం భూములు ఇండ్లు సర్వం కోల్పోయిన వారికి పునరావాసం నిమిత్తము అరుదులైన వారికి ఉద్యోగాల కోసం ఏడాది లోపల కలెక్టర్ కు దరఖాస్తులు చేసుకుంటే ఆ జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పిస్తాం.1987. సంవత్సరంలో వన్ ఇయర్ నిబంధనను తొలగించి వారి ఉద్యోగాల కోసం భారీ మధ్యతరహాసాగు నీరు విద్యుత్ ప్రాజెక్టులలో జూనియర్ అసిస్టెంట్ టైపిస్టు స్కాలర్ హెల్పర్ డ్రైవర్ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించవచ్చని ప్రభుత్వం జీవోను జారీ.2012 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో.30-4-1999 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి మరియు జాయింట్ కలెక్టర్ చిరంజీవిలు కలిసి శ్రీశైలం నిర్వాసితుల నిర్ణయం తీసుకొని ఈ ప్రకారం గా చేస్తే చాలామంది నిర్వాసితులకు అన్యాయం జరుగుతుందని ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లా కలెక్టర్ 2025 కటాఫ్ డేట్లు నిర్ణయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడే నిర్వాసితులు 46 మంది హైకోర్టుకు అప్పీల్ చేసుకోగా కోర్టు తీర్పులో వారికి సాన అనుకూలంగా జడ్జిమెంట్ చెప్పినది నష్టపోయిన నిర్వాసిత బాధితుల కుటుంబాల్లో ఎవరు అరుదులుగా ఉన్న నిర్వాసితునికి ఉద్యోగాలు కల్పించాలని హైకోర్టు తీర్పు చెప్పింది. మిగతా జిల్లాలలో ఉన్న శ్రీశైలం 2000 మంది నిర్వాసితులకు ఆనాటి హైకోర్టు తీర్పు ప్రకారం వర్తింప చేస్తుందని ప్రభుత్వాలకు తెలుసు ప్రజా ప్రతినిధులకు తెలుసు అధికారులకు తెలుసు కానీ ఉద్యోగాల విషయంలో నష్టపరిహారాల విషయంలో వెనుకడుగు వేస్తున్న ప్రభుత్వం ఎందుకు అని శ్రీశైలం నిర్వాసితులు తెలంగాణ రాష్ట్ర ప్రగతి భవనం ప్రజావాణిలో ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డికి లిఖితపూర్వకంగా వారి సమస్యలను సమర్పించుకున్న 2000 మంది నిర్వాసితులు.

## ఎన్నికల పారదర్శకతే లక్ష్యం

మహబూబ్ నగర్ డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు కీలక బాధ్యత వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన వెబెక్స్ శిక్షణా కార్యక్రమంలో ఆయన అధికారులు మరియు ఎన్నికల సిబ్బందికి మార్గదర్శకాలు అందించారు. నామినేషన్ పరిశీలన, ఉపసంహరణ విధానం, తుది జాబితా సిద్ధీకరణ, నమూనా పత్రాల ప్రక్రియలపై పూర్తిగా అవగాహనతో, చట్టబద్ధంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత అధికారులదేనని కలెక్టర్ స్పష్టం చేశారు. శిక్షణలో కలెక్టర్ ముఖ్యంగా పేర్కొన్న అంశాలు : సరైన చట్టపరమైన కారణం లేకుండా నామినేషన్లు తిరస్కరించరాదని స్పష్టం చేశారు. అభ్యర్థిత్వ ఉపసంహరణ కేవలం అభ్యర్థి స్వయంగా లేదా అధికార ప్రతినిధి ద్వారా సమర్పించిన పత్రానికే చెల్లుబాటు ఉంటుందని తెలిపారు.ఉపసంహరణకు ఏడవ రోజు సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తర్వాత ఉపసంహరణ రద్దుకు అవకాశం లేదని స్పష్టంచేశారు.ఉపసంహరణ అనంతరం నమూనా పత్రం%-%9 ప్రకారం పోటీ అభ్యర్థుల తుది జాబితా సిద్ధం చేయాలని సూచించారు.అభ్యర్థుల పేర్లు తెలుగు వర్ణమాల క్రమంలో నమోదు చేయడం తప్పనిసరి నియమమని, ఈ విధానాల్లో ఏ తప్పిదమూ అనుమతించబోమని కలెక్టర్ హెచ్చరించారు.ఎన్నికలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా సాగేందుకు అందరు అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ వెంకట్ రెడ్డి, ఆర్డిఓ నవీన్, ట్రైనీ డిపిఓ నిఖిత, మాస్టర్ ట్రైనర్ బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముడుమాల లో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**కృష్ణ డిసెంబర్/ 3 (ప్రజాజ్యోతి)**
కృష్ణ మండల పరిధిలోని ముడుమాలలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి నిజాముద్దీన్, హెచ్ఎంలు వి. రామకృష్ణ దండు శేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ ఈ సందర్భంగా దివ్యాంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## జర్నలిస్ట్ మోహన్ రాజ్ కుటుంబానికి భీస్మరాజ్ ఫౌండేషన్ పరామర్శ

**దామరగిద్ద డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి నారాయణపేట టౌన్ రిపోర్టర్ మోహన్ రాజ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ విషాద వార్త తెలుసుకున్న భీస్మరాజ్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ కె. రాజ్ కుమార్ రెడ్డి బుధవారం అన్నాసాగర్ గ్రామానికి చేరుకున్నారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఆయన, అనంతరం మోహన్ రాజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ భీస్మరాజ్ ఫౌండేషన్ తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తుందని హామీ ఇచ్చారు. సమాజ సేవా పట్ల భీస్మరాజ్ ఫౌండేషన్‌కు ఉన్న నిబద్ధత మరోసారి ఈ సందర్భంగా స్పష్టంగా కనిపించిందని గ్రామస్థులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న సంతోష్ వై. సంతోష్ రఘు రాజప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ పై దాడి

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 03: వెంకటాపురం స్టేజి దగ్గర ఆర్టీసీ డ్రైవర్ పై ఆటో డ్రైవర్ దాడి చేసిన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం వెంకటాపురం స్టేజిలో బుధవారం రోజున ఉదయం 11 గంటల సమయంలో కండక్టర్ అనిత తెలిపిన వివరాల ప్రకారం గద్వాల డిపోకు చెందిన టీఎస్ 33 టి 27 54 గల బస్సు కర్నూల్ నుండి ఐజకు వెళుతుండగా వెంకటాపురం స్టేజి దగ్గర బస్సు కంటే ముందు ఒక ఆటో నిలపడం జరిగింది ఆటో అడ్డంగా ఉందని మా యొక్క బస్సు సైడ్ కి తీసుకుని వెళుతుండగా ఆటో డ్రైవర్ మాకు తగులుతే ఎట్లా అంటూ దుర్భాషలాడుతూ డ్రైవర్ లోకన ని ఆటో డ్రైవర్ పరమేష్ బస్సుల నుండి కిందకి లాగడం జరిగింది. నేను ఎందుకు అలా కొట్లాడుతున్నారని వెళితే నాను కూడా దుర్భాష లాగడం జరిగింది ఆటో డ్రైవర్ అని తెలపడం జరిగింది అట్టువారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఐజ పోలీస్ స్టేషన్లో వారి మీద చర్యలు తీసుకోవాలంటు కేసు నమోదు చేయడం జరిగిందని తెలపడం జరిగింది.

## మావిళ్ళపల్లి చక్రవర్తి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

చిన్నంబావి డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)చిన్నంబావి మండలం గూడెం గ్రామానికి చెందిన మావిళ్లపల్లి చక్రవర్తి గారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బెక్కెం గ్రామ పంచాయతీలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటస్వామి, వెంకటేశ్వరరావు, అల్లం రవి, కుమ్మరి బిచ్చన్న, మద్దూర్ కురుమయ్య, మామిళ్ళపల్లి కురుమయ్య, క్యాతురు రాముడు హాజరై అభ్యర్థికి మద్దతు తెలిపారు.అదే విధంగా సిపిఎం పార్టీ జిల్లా అధ్యక్షులు ఆది, మామిళ్ళపల్లి శాంతయ్య తదితరులు కూడా పాల్గొని చక్రవర్తి గారికి తమ ఆశీర్వాదాలు తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థి ఘనవిజయం సాధించాలని నాయకులు ఆకాంక్ష వ్యక్తం చేశారు.



## తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంత్ చారి

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు శ్రీకాంతా చారి అని, తెలంగాణ నవ నిర్మాణంలో అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు, బుధవారం తెలంగాణ మలిదశ ఉద్యమం తొలి అమరవీరుడు శ్రీకాంతాచారి 16వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రతాప్ చారి,పాండు చారి,జెపి చారి, మన్యం చారి, అరవింద్ చారి, కేశవా చారి, ప్రసాద్ చారి, సుగుణా చారి, వీర సత్యం చారి, కపిలవాయి గోపి చారి ,శ్రీను చారి, వేణు చారి, నరేందర్ చారి, రాజు చారి, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలు రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన

**– హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాములు గౌడ్**



**దామరగిద్ద డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**
పెరుగుతున్న సైబర్ నేరాలు రహదారి ప్రమాదాల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దామరగిద్ద పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. దామరగిద్ద ఎస్ఐ పి రవి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని భవానిమాత ఆలయం ఆవరణలో సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ మొబైల్ ఫోన్‌లు సోషల్ మీడియా ఆన్‌లైన్ బ్యాంకింగ్ యూపీఐ లావాదేవీల ద్వారా మోసాలు పెరుగుతున్నాయని వారు వివరించారు. అజ్ఞాత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్ లింక్స్ మెసేజ్‌లకు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. బ్యాంకు ఖాతా నెంబర్లు ఓటీపీలు పాస్‌వర్డ్‌లు ఏటీఎం పిన్‌లు వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పవద్దని ప్రజలకు సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలపై కూడా అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ సీట్‌బెల్ట్ ధరించి మాత్రమే వాహనాలు నడపాలని ట్రాఫిక్ సంకేతాలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయకుండా అనుమానాస్పద వెబ్‌సైట్లు తెరవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం సైబర్ నేరాల బారిన పడిన వారు భయపడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని లేదా సైబర్ హెల్ప్‌లైన్‌క నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్రాములు గౌడ్‌తో పాటు పోలీస్ సిబ్బంది వెంకటేశ్వరమ్మ బుగ్గప్ప సురేందర్ గ్రామ ప్రజలు యువకులు వాహనదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏకగ్రీవములను ఆపాలి

**–ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిపించాలని**
**–జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేత**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 03:**
గద్వాల జిల్లా కలెక్టర్ కి,జిల్లా ఎస్పీకి బుధవారం రోజున వినతి పత్రం ద్వారా కోరిన ఎం.అల్ల ప్రకాష్ రాజశ్రీ గార్లపాడు గ్రామంలో పంచాయతీ ఎన్నికలు ఏకగ్రీవంగా చేయాలని కొందరు నాయకులు డబ్బు వేలం పాట వేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు.నామినేషన్ వేసేందుకు ముందుకు వచ్చే వారిని భయభ్రాంతులకు గురిచేసి బెదిరింపులకు పాల్పడుతున్నారనిప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిపించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీనిరాజశ్రీ గార్లపాడు గ్రమవాసి కోరిన ఎం.అల్లాబకాష్ డబ్బు వేలం పాట వేసి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారు అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

# కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం







**– దివ్యాంగులకు సమాన గౌరవం అవసరం**
**– మండల విద్యాధికారి కృష్ణారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందుజమన్**

**దామరగిద్ద డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి):**
దామరగిద్ద మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందుజమన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులతో వివిధ ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థులు శారీరకంగా మాత్రమే ప్రత్యేక అవసరాలు ఉన్నవారని మానసికంగా పూర్తిగా సామర్థ్యవంతులని తెలిపారు. వారిపై ఎలాంటి వివక్ష చూపకుండా సమాన గౌరవంతో చూడాలని తల్లిదండ్రులు తమ పిల్లలను సాధారణ విద్యార్థులతో పాటు చదివిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. అలాగే దివ్యాంగ ఉపాధ్యాయుడు అంజప్పను మండల విద్యాధికారి కృష్ణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని దివ్యాంగ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక ఉపాధ్యాయులు విజయలక్ష్మి గోపాల్ భాగ్యమ్మ ఉపాధ్యాయులు ఉసేనప్ప శంకర్ తారాబాయి సీఆర్పీలు మహిపాల్ రాములు నాగేందర్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అందరివాన్ని.. ఆదరించండి..


**అడ్డాకుల సర్పంచ్ అభ్యర్థి ఖాజా మైనుద్దీన్**



**అడ్డాకుల. డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి)**
అందరివాన్ని....ఆదరించండి... అభివృద్ధి చేసి చూపిస్తానని అడ్డాకుల సర్పంచ్ ( కాంగ్రెస్ పార్టీ రెబల్ ) అభ్యర్థి ఖాజా మైనుద్దీన్ అన్నారు. బుధవారం " ప్రజా జ్యోతి" తో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో ఎన్నో సామాజిక, సేవ కార్యక్రమాలు ఏర్పాటు చేశానని, పేద కుటుంబంలో ఉన్న వారు ఎవరైనా మృతి చెందితే వారి అంత్యక్రియల కొరకు, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం చేశానని గుర్తు చేశారు. యువత క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతో గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్టులు ఉచితంగా అందించానని తెలిపారు. అడ్డాకుల గ్రామానికి క్రీడలలో మంచి పేరు రావాలని ఎన్నో సార్లు క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించానని వివరించారు. హిందూ, ముస్లిం అనే భేదాలు లేకుండా హిందూ దేవాలయాలకు తన సొంత డబ్బులను విరాళంగా ఇచ్చానని, శివ, అయ్యప్ప స్వామి మాలధారణ వేసిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలలో అడ్డాకుల సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.

# నామినేషన్ కేంద్ర్రాలను పరిశీలించిన ఎంపీడీవో ఎస్సై,

**చిన్నంబావి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**
చిన్నంబావి మండలంలోని పెద్ద మారూర్ చిన్నమారుర్ పెద్ద దగడ అయ్యవారిపల్లి కొప్పునూర్ వెలగొండ గ్రామాల కస్టర్లలో నామినేషన్ కేంద్రాలను ఎంపీడీవో ఆదర్శ గౌడ్ ఎస్సై ఏ నాగరాజు పరిశీలించారు అధికారులు చేపట్టిన ఏర్పాట్లు. భద్రత చర్యలు అభ్యర్థులకు ఇచ్చే సౌకర్యాలను కచ్చితంగా పరిశీలిస్తూ సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఎంపీడీవో, ఎస్సై సూచించారు నామినేషన్ కేంద్రాల్లో సదుపాయాలు. పోలీస్ బందోబస్తు లాంటి అంశాలను ఆరా తీసి లోపాలు కనిపించిన చోట వెంటనే సరిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ సజావు గా కొనసాగాలని ప్రజలు అభ్యర్థులు నియమ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు ఎస్ఐ నాగరాజు ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి ఆఫీసర్ లు పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు,పోలీస్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు బి గోవిందమ్మ కే గోవిందమ్మ, లో%శీ%క అరుణ, తదితరులున్నారు






# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

**చిన్నంబావి మండల ఎంపీడీవో, ఆదర్శ గౌడ్**





**చిన్నంబావి, డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణకు సర్వం సిద్ధం అన్ని ఏర్పాట్లు చేశామని మండల అభివృద్ధి అధికారి ఆదర్శ్ గౌడ్ బుధవారం తెలిపారు గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలకు గాను మూడవ దశలో ఎన్నికలు జరుగునున్న చిన్నంబావి మండల%శీ%లో 17 గ్రామ పంచాయతీల సర్పంచులు. వార్డు సభ్యుల. నామినేషన్ల స్వీకరణకు మండల యంత్రాంగం ఎన్నికల ఉన్నారని. బుధవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల%శీ%లో ఏర్పాటు చేయబడినది 6 క్లస్టర్ గ్రామాల పరిధిలో దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్లు దాఖలు చేయుటకు సిద్ధంగా ఉన్నాయని చిన్నంబావి మండల అభివృద్ధి అధికారి ఆదర్శ్ గౌడ్ పాత్రికేయులకు తెలిపారు

# ప్రాణాలను అర్పించి ఉద్యమ జ్వాలను రగిలించిన మహనీయుడు శ్రీకాంత్ ఆచారి

## – వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన ప్రాణాలను అర్పించి ఉద్యమ జ్వాలను రగిలించిన మహనీయుడైన తెలంగాణ జాతిపిత శ్రీకాంత్ ఆచారి వర్ధంతిని పురస్కరించుకుని బుదవారం వనపర్తిలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకుడు, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, వాల్మీకి సంఘం జిల్లా నాయకుడు బుసిరెడ్డి స్వామి తదితరులు మాట్లాడారు. శ్రీకాంత్ ఆచారి 3 డిసెంబర్ 2009న ఉద్యమాన్ని అణచివేయాలన్న అప్పటి సమైక్యాంధ్ర పాలకుల చర్యలకు వ్యతిరేకంగా, ఉద్యమం నిలబడాలనే ధృఢ సంకల్పంతో పెట్రోల్ పోసుకొని ఆత్మబలిదానం చేసి "జై తెలంగాణ" నినాదాలతో ప్రజల్లో ఆవేశం రగిలించిన విషయాన్ని వారు స్మరించారు. ఉద్యమ కాలంలో వంటవార్పు, బస్సు డిపోల వద్ద దీక్షలు, సకల జనుల సమ్మెలు, ఉద్యోగులు, విద్యార్థులు, జర్నలిస్టులు, లాయర్లలో స్ఫూర్తిని నింపడంలోశ్రీకాంత్ ఆచారి పాత్ర అమోఘమని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఉద్యమకారులను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేసిన



నాయకులు, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి గౌరవిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# పార్కులో చీకట్లకు చెక్!

## – వజ్రాల రమేష్ చర్యతో చెట్టు కొమ్మలు తొలగింపు, లైట్లు సరిచేత

**వనపర్తి టౌన్, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని బండారు నగర్‌లో ఉన్న ప్రజా కవి కాలేజీ పార్కులో రాత్రివేళల్లో చీకటి ఎక్కువగా ఉండడంతో పలువురు పార్క్‌ను ఉపయోగించే వారు అసౌకర్యం వ్యక్తం చేశారు. పార్కులో లైట్లు ఉన్నప్పటికీ చెట్టు కొమ్మలు అడ్డుగా ఉండటంతో చీకటిగా మారిన విషయం యువజన నాయకుడు వజ్రాల రమేష్ దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే స్పందించిన రమేష్



సంబంధిత మున్సిపల్ కమిషనర్, అలాగే మున్సిపాలిటీ ఎలక్ట్రిషన్ కు ఫోన్ చేసి సమస్యను తెలియజేశారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పార్కులో వెలుతురు అడ్డుకుంటున్న చెట్టు కొమ్మలను తొలగించి, లైట్లను సరిచేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ చర్యలతో పార్కులో వెలుతురు మెరుగై, అక్కడికి వెళ్తున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# స్వతంత్ర ఓటుకు పోలీసుల రక్షణ కవచం

## – "శాంతియుత ఎన్నికలే లక్ష్యం ౹ పోలీసుల కఠిన పర్యవేక్షణలో సమస్యాత్మక గ్రామాలు"

**మహబూబ్ నగర్ డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
జిల్లాలో స్వేచ్ఛాయుత, శాంతియుత గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం పోలీసుల పర్యవేక్షణ మరింత బలపడింది. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన బాలానగర్, పెద్ద రేవల్లి గ్రామాలను జిల్లా ఎస్పీ దారావత్ జానకి బుధవారం ప్రత్యేకంగా సందర్శించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ లెనిన్ ఎస్పీ వెంట ఉన్నారు. నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ, స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలు, ఆందోళనలు తెలుసుకున్నారు. స్థానిక స్థాయిలో ఎన్నికల వాతావరణం, భద్రతా ఏర్పాట్లు, శాంతి పరిస్థితులను పూర్తిగా సమీక్షించారు.ఎన్నికల నేపథ్యంలో ప్రతీ ఓటరు ఎలాంటి భయం లేదా ఒత్తిడిలేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిధిలో ర్యాలీలు, ధర్నాలు, ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు నో చెప్పాలి. ఓటర్లపై బెదిరింపులు, ప్రలోభాలిచ్చుడం, డబ్బు పంపిణీ చేయడం చట్టరీత్యా నేరం.పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల లోపు గుంపులు, ప్రచారం పూర్తిగా నిషేధం. శాంతి



భద్రతలకు భంగం కలిగించే చర్యలపై తక్షణం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎన్నికల నియమావళిపై ఎస్పీ కీలక సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ
"ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండి" అని కోరారు. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ఎన్నికలు నిష్పాక్షికంగా, అడ్డంకులు లేకుండా సాగేందుకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# నెల్లికుదురు రాములు పార్థివ దేహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలంపూర్ సురేందర్ రావు

**కొల్లాపూర్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి**
ఎన్మనబెట్ల గ్రామం లో నెల్లికుదురు రాములు మంగళవారం నాడు అనారోగ్యంతో చనిపోయారు విషయాన్ని తెలుసుకుంన్న బీ ఆర్ స్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అలంపూర్ సురేందర్ రావు నెల్లికుదురు రాములు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబ సభ్యులకు 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు అలాగే వారి కూతురికి చదువుల కు సంవత్సరానికి 20000/- వేల రూపాయలు పదవ తరగతి వరకు తన వంతు సాయం అందిస్తానని హామీ అలాగే వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసానిచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేశసేవకు దారి చూపిన శిబిరం

## –"ఎన్‌సీసీ కేడెట్లు దేశభక్తి-సేవాభావం పెంపొందించుకోవాలి"
## – కల్నల్ ప్రశాంత్ కుమార్

**మహబూబ్‌నగర్ డిసెంబర్ 3 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
8వ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక శిక్షణ శిబిరం ఎ.టి.సీ - 11 బుధవారం మహబూబ్‌నగర్‌లోని జెపీఎన్‌సీఈ ఇంజనీరింగ్ కళాశాలలో విజయవంతంగా ముగిసింది. నవంబర్ 25 నుంచి నిర్వహించిన ఈ పది రోజుల శిక్షణ శిబిరంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల నుండి మొత్తం 519 మంది కేడెట్లు పాల్గొన్నారు. శిబిరం లో భాగంగా మ్యాప్ రీడింగ్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్, ఫీల్డ్ క్రాఫ్ట్, ఫైరింగ్, ఫైర్ ఫైటింగ్ వంటి ప్రత్యేక శిక్షణలు ఇవ్వడంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించబడినట్లు నిర్వాహకులు తెలిపారు.అంతేకాక, శిబిరంలో నిర్వహించిన రెడ్‌క్రాస్ రక్తదాన కార్యక్రమంలో అనేక మంది కేడెట్లు రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.ఈ శిబిరాన్ని 8వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె. సింగ్ పర్యవేక్షించారు.
హైదరాబాద్ గ్రూప్ ఎన్‌సీసీ కమాండర్ కల్నల్ ప్రశాంత్ కుమార్ శిబిరాన్ని సందర్శించి కేడెట్లతో మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
"ఎన్‌సీసీ కేవలం శిక్షణ కాదు, వ్యక్తిత్వ వికాసం, దేశభక్తి, ధైర్యం, సేవాస్ఫూర్తి ఇవే నిజమైన కేడెట్ లక్షణాలు." అని అన్నారు. ఈ శిబిరం ద్వారా కేడెట్లు శారీరక దృఢత్వం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే సామర్థ్యం, జాతీయ స్ఫూర్తి, సేవాభావం నేర్చుకున్నారని అధికారులు పేర్కొన్నారు.



# స్క్రూటినీపై కలెక్టర్ కట్టుదిట్టమైన పర్యవేక్షణ

## – అధికారులు నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలి

**మహబూబ్ నగర్ డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో పారదర్శకత, నిష్పాక్షికతకు ప్రాధాన్యతనిస్తూ రెండో విడత నామినేషన్ల స్క్రూటినీని బుధవారం కోయిలకొండ మండలంలో కలెక్టర్ విజయేందిర బోయి స్వయంగా పర్యవేక్షించారు. కోయిలకొండ క్లస్టర్-5 లోని కోయిలకొండ, ఆచార్యపూర్, ఇబ్రహీం నగర్, వీరంపల్లి ప్రాంతాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థుల నామినేషన్ల పరిశీలనను వినూత్నంగా సమీక్షించారు.స్క్రూటినీ ప్రక్రియపై రిటర్నింగ్ అధికారుల నుండి వివరాలు సేకరించి, ఆన్‌లైన్ విధానం ద్వారా నామినేషన్ల పరిశీలన ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా పరిశీలించారు. అప్లోడింగ్ వ్యవస్థలో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సూచించారు. తరువాత ఎం.పి.డి.ఓ కార్యాలయంలో పోలింగ్ సామాగ్రిని పరిశీలించిన కలెక్టర్, పోలింగ్ డిస్ట్రిబ్యూషన్‌కు పక్కా ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఏ చిన్న నిర్లక్ష్యం కూడ ఆమోదయోగ్యం కాదని హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికోసం పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై కూడా ప్రత్యేకంగా ఆరా తీశారు. విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పర్యవేక్షించాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో, బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.



# 24 ఏళ్ల నా జీవితం..ప్రజాసేవకే అంకితం..

## సర్పంచ్ గా గెలిపించండి....అవినీతి లేని పాలన అందిస్తా.. అడ్డాకులను అభివృద్ధి బాటలో నడిపిస్తా... బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తిరుపతిరెడ్డి



**అడ్డాకుల. డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి )** 24 సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో ప్రజాసేవకే నా జీవితాన్ని అంకితం చేశానని, రానున్న సర్పంచ్ ఎన్నికలలో గెలిపిస్తే అవినీతి లేని పాలన అందిస్తానని, అడ్డాకుల గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొక్కలపల్లి తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం "ప్రజా జ్యోతి" తో ఆయన మాట్లాడుతూ అడ్డాకుల గ్రామంలో సామాజిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు చేశానని అన్ని గుర్తు చేశారు. వినాయక మండపాలకు విరాళాలతోపాటు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశానని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీలతో పాటు టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి రైతుబంధు సమితి మండల అధ్యక్షులుగా పని చేశానని అన్నారు. టిఆర్ఎస్ పార్టీలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కల్పించారని వివరించారు. గురువారం వేస్తున్న నామినేషన్ కు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, సర్పంచ్ ఎన్నికలలో సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

## "వెల్లటూర్ గ్రామ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా కురువ భాగ్యమ్మ, నామినేషన్లు దాఖలు



**చిన్నంబావి డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూర్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా కురువ భాగ్యమ్మ పెద్ద మల్లయ్య బుధవారం తమ నామినేషన్ దాఖలు చేశారు అయ్యవారిపల్లి క్లస్టర్ రైతు వేదిక లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ వెల్లటూర్ గ్రామ పంచాయతీ ప్రజలు తనను ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు అభిమానులు పాల్గొన్నారు

## జిల్లాలో 30. 30 (ఎ ) పోలీస్ యాక్ట్ అమలు



**చిన్నంబావి డిసెంబర్ 3 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం ఎస్సై ఏ నాగరాజు మాట్లాడుతూ శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెలరోజులపాటు అనగా (డిసెంబర్ 1 తేదీ నుండి 31 వ తేదీ ) వరకు జిల్లా వ్యాప్తంగా 30. 30 (ఏ ) పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు తెలిపారు దీని ప్రకారం పోలీస్ అధికారుల అనుమతులు లేకుండా మండలంలో ప్రజలు ధర్నాలు,రాక్షరోకులు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు, నిర్వహించరాదని తెలిపారు అలాగే ప్రజాధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు కావున మండల ప్రజాలు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు ఎటువంటి అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్ట రీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది అనంతరం చిన్నంబావి మండల ఎస్సై నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఎవరైనా ఎన్నికల కమిషన్ నియమా నిబంధనలను ఉల్లంగించినట్టయితే చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగింది

# గ్రామ సర్పంచ్ కుర్చీ నువ్వా నేనా

**-బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల అభివృద్ధికి**
**-కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల అభివృద్ధికి**
**-రెండు పార్టీల మధ్యల ప్రజల తీర్పు**
**-అన్నదాతలకు యాసంగి రైతుబంధు ఎప్పుడు**
**-ఎనభెట్ల గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సింధుజ భర్త సురేందర్‌రావు**





**కొల్లాపూర్ డిసెంబర్ 3 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రంలో సింగల్ విండో సొసైటీ ఉన్న రైతులకు రుణమాఫీ రాలేదు కొల్లాపూర్ మండలంలో చాలామంది రైతులు ఉన్నారు. కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న కొన్ని సొసైటీల రైతులకు నాటి నుండి నేటి ఇంకా చాలామంది రైతు రుణమాఫీ కాలేదని పలుసార్లు ప్రభుత్వాలకు అధికారులకు లిఖితపూర్వకంగా మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము రెండు సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వృద్ధులకు మహిళలకు వికలాంగులకు వితంతులకు 4000- 6000. అదేవిధంగా కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం మరియు ఇందిరమ్మ ఇండ్లు కొల్లాపూర్ మండల కేంద్రంలో వచ్చిన ఇండ్లను కూడా ఇలాంటి నుండి నేటి వరకు పంపిణీ భూమి పూజ కార్యక్రమాలు కూడా ఏ ఒక్క గ్రామంలో జరగలేదు. స్థానిక లోపల బాడీ ఎలక్షన్లో మాయ పకీర మాటలు చెప్పి గారడితో ప్రజలను మోసం చేయడానికి వస్తున్న మోసగాళ్ల జాగ్రత్త గ్రామ ప్రజలు రెండు సంవత్సరాల క్రిందట మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్ళీ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులుగా గెలవాలని గ్రామాలలో ప్రయత్నాలు చేస్తున్నారు కాంగ్రెస్ వాళ్ల వారి మాటలకు మోస పోవద్దు. ఒక్కటే మీరు గుర్తు పెట్టుకోవాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీలను ఎక్కడ మీరు నెరవేర్చాలని కాంగ్రెస్ నాయకులను నిలదీయండి ప్రజలకు ఒకటి నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పబ్బం గడుపుకున్నారు ఇంతవరకు గ్రామాలలో పథకాలు అమలు కాలేదు అని ప్రజల తరపున రాష్ట్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి గత టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు చేసిన అభివృద్ధి పనులే గ్రామాలలో ఉన్నవి తప్ప కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల గడుస్తున్న ఒక్క పని కూడా గ్రామాలలో జరగలేదని మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాలు గ్రామ పరిపాలనలో ఉన్నప్పుడు మిషన్ భగీరథ నీళ్లు వీధుల ఇట్లు సైడ్ డ్రైనేజీలు సిసి రోడ్లు ఇంటింటికి మిషన్ భగీరథ నీళు గ్రామాలలో ఐమాక్స్ లైట్లు తెలుగు జాతి ముదిరాజ్ బిడ్డలకు చాపల వెహికల్ వ్యాన్లు గొల్ల యాదవ జాతి ముద్దుబిడ్డలకు జీవన ఉపాధికి గొర్ల పంపిణీ గ్రామాలలో కల్లుగీత కార్మికులకు పింఛన్లు గ్రామాలలో ఎన్నో ఏళ్లుగా స్మశాన వాటిక లకు దారులు లేక ఇబ్బందులు పడుతూ ఉంటే కేసీఆర్ వైకుంఠ ధాబాలు ఏర్పాటు సంవత్సరంలో రైతులకు రెండుసార్లు రైతుబంధు పారుశుద్ధ్యం రోడ్డు ఇరువైపున ముళ్ళ కంప చెట్లు పలు అభివృద్ధి పనులు గ్రామాలలో జరిగినవి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క పని కూడా జరగలేదని మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల మహిళలు దావకానలో డెలివరీ అయిన తర్వాత కెసిఆర్ కిట్టు ఇచ్చి పేదవారిని ఆదుకున్న బిఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతోపాటు 420 ఎజెండా మేనిఫెస్టోలో పెట్టిన పథకాలలో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ అమలు పరిచారని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గ్రామాలలో మాయ మాటలు చెప్పి మాటల గారడితో ఓటర్లను మోసం చేసి మళ్లీ లోకల్ బాడీ ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామలో ఏ ముఖం పెట్టుకొని తిరుగుతున్నారని మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీ10 ఏళ్ల అభివృద్ధికి 2 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ కి రెండు పార్టీల మధ్య నువ్వా నేనా అనే విధముగా గ్రామాలలో త్వరలోనే జోరు అందుకుంటున్న రెండు పార్టీల ప్రచారాలు. ఎన్.బెట్ల గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి ఎల్లేని ఉమాదేవి భర్త డిసి సురేష్ రెండు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రైతు రుణమాఫీలు మహిళలకు ఫ్రే బస్సు 500 గ్యాస్ సిలిండర్లు ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్లు కరెంటు దాటిన వారికి ఫ్రీ ఆరు గ్యారెంటీలు అమలు ఒక దానికి ఒకటి ప్రభుత్వం చేస్తూనే ఉంది అని మాట్లాడారు. 10 సంవత్సరాల అభివృద్ధికి రెండు సంవత్సరాల అభివృద్ధికి రెండు పార్టీల మధ్యన యుద్ధం సై అంటే సై గ్రామాలలో మొదలయ్యింది త్వరలోనే ప్రజా తీర్పు వేచి చూద్దాం.

## చిన్నంబావి మండలంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో, సుబ్రహ్మణ్యం

**చిన్నంబావి, మండలం డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పై అధికారులు జాగ్రత్తలు వహించాలని ఆర్డీవో సుబ్రహ్మణ్యం బుధవారం చిన్నంబావి మండలంలో పెద్ద మారూర్ అయ్యవారిపల్లి కస్టర్లలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ పక్రియను సజావుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ కేంద్రాలకు వచ్చిన వారిని మాత్రమే అనుమతించాలని నామినేషన్ పత్రాలతో పాటు గెజిటెడ్ డిక్లరేషన్ సమర్పించిన అంగీకరించాలన్నారు. అదేవిధంగా నామినేషన్ వేసే అభ్యర్థులు సమన్వయంతో అధికారులకు సహకరించవలసిందిగా తెలిపారు. ఆర్డీవో వెంట ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్, తాహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీ ఓ. రామస్వామి , పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.



## హిందూ దేవతలపై సీఎం వ్యాఖ్యలకు క్షమాపణ కోరిన హిందూ వాహిని

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు హిందూ దేవతలను కించపరిచేలా ఉన్నాయని ఆరోపిస్తూ హిందూ వాహిని తీవ్రంగా స్పందించింది. బుధవారం హిందూ వాహిని కార్యకర్తలు నిర్వహించిన విలేకరుల సమావేశంలో హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని బాధించాయి. ఆయన వెంటనే యావత్ హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి" అని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల పాలనలో అభివృద్ధి జరగలేదని, ప్రజల సమస్యలు పెరిగాయని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం పవిత్రమైన హిందూ దేవతలను అవమానించడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, రాబోయే కాలంలో హిందూ సమాజం తగిన బుద్ధి చెప్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, పోలేపల్లి అరవింద్, జిల్లా నాయకులు నరేష్, మణి, నందతో పాటు హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.



# "ప్రతి శిశువు ఆరోగ్యమే మొదటి ప్రాధాన్యత"

**-యెన్నం అన్న హెల్త్ కిట్ల పంపిణీ ప్రారంభం**
**- నవజాత శిశువుల సంరక్షణకు సీఎం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని ఎమ్మెల్యే వ్యాఖ్య**

**మహబూబ్ నగర్ డిసెంబర్ 03 ( ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నవజాత శిశువుల ఆరోగ్య భద్రతను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన ప్రతి తల్లికి "యెన్నం అన్న హెల్త్ కిట్" అందజేయనున్నట్లు ప్రకటించారు. శిశువు పుట్టిన తొలి రోజులే ఆరోగ్య పునాది కావడంతో, అవసరమైన సంరక్షణ, పోషణ మరియు శుభ్రత మీద కుటుంబాలకు అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కిట్‌లో శిశువు ఆరోగ్యానికి ఉపయోగపడే అవసరమైన వస్తువులు ఉండనున్నాయని పేర్కొన్నారు."నవజాత శిశువు ఆరోగ్యం కుటుంబ శ్రేయస్సుకు బలమైన మొదటి అడుగు. ఈ కిట్ తల్లి%-%శిశువుకు తక్షణ సహాయాన్ని అందించి ఆరోగ్య పరిరక్షణపై దృష్టి సారించేందుకు తోడ్పడుతుంది" అని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరుగుతున్న



ప్రసవాల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని సిబ్బంది, వసతులు, వైద్య పరికరాల బలోపేతానికి చర్యలు చేపడతామని ఆయన వెల్లడించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర మాట్లాడుతూ
"తల్లి%-%శిశు ఆరోగ్యంలో ప్రసవానంతర సంరక్షణ అత్యంత ముఖ్యం. ఈ హెల్త్ కిట్ ద్వారా తల్లులకు సరైన దిశలో మార్గదర్శనం లభిస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంద్ర, గుండా మనోహర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలకు పటిష్ట పోలీస్ బందోబస్తు






**-బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు పోలీసు వారికి సహకరించాలి: సీఐ రాంలాల్ రాథోడ్**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో శ్రీ పడమటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్ తెలిపారు. ఈనెల రెండవ తేదీ నుండి ప్రారంభమైనటువంటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు డిసెంబర్ 9వ తేదీ వరకు కొనసాగుతున్నందున బ్రహ్మోత్సవాలకు ఎలాంటి ఆటకంతో పాటు అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరగేందుకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు మఖ్తల్ సీఐ రాంలాల్ రాథోడ్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారి సూచనల మేరకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అంబులెన్స్ సదుపాయం సిద్ధంగా ఉంచడంతో పాటు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక సాయుధ పోలీసులతో రోప్ పార్టీ ని ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందని, భక్తులకు సేవా సూచనలు అందించేందుకు పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ను మక్తల్ గ్రామ దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరలో దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
అవసరమైన పోలీస్ సిబ్బందిని నియమించి ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల భద్రత, దేవాలయ పరిసరాలలో శాంతిభద్రతలను నిర్ధారించేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఏవైనా అత్యవసర పరిస్థితులకు వెంటనే స్పందించే విధంగా పోలీస్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భక్తులు శాంతియుత వాతావరణంలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పోలీసులకు సహకరించాలని సీఐ రాంలాల్ రాథోడ్ కోరారు

# కన్నుల పండగగా శ్రీ దత్తాత్రేయ స్వామి రథోత్సవం




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):**


నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామ సమీపంలో పచ్చని పంట పొలాల మధ్య చుట్టూరా గుండ్ల మధ్యలో వెలసిన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆలయ అర్చకులు కృష్ణ ప్రసాద్ జోషి,టెక్ రాజ్ జోషి తెల్లవారుజామున శ్రీ దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. దత్తాత్రేయ జయంతి సందర్భంగా స్వామివారిని తెల్లవారుజాము నుండి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవమూర్తిని పల్లకిలో మేళ తాళాల మధ్య భక్తుల శ్రీ దత్త నామస్మరణలతో రథోత్సవం చుట్టు ప్రదర్శన నిర్వహించి రథంపై ఉత్సవ మూర్తిని ఉంచి అర్చకులు మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం శ్రీ దత్తాత్రేయ స్వామివారి జయంతి వేడుకలకు విచ్చేసిన వందలాది మంది భక్తులు దత్తాత్రేయ నామాలు స్మరిస్తూ, కేరింతలు, భక్తుల పలకల కోలాటాల మధ్య భక్తులు పోటీపడుతూ రథోత్సవాన్ని లాగారు. రథోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు విచ్చేసిన వందలాది భక్తుల శ్రీ దత్త నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వెంకట్రాములు, కృష్ణయ్య గౌడ్, మనోహర్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్**





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 03:**

గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ ఆధ్వర్యంలోఇటిక్యాల మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు నరేంద్ర వారి అనుచరులు బీజేపీ పార్టీని వదలి బుదవారం రోజున కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ.సంపత్ కుమార్.ఈ కార్యక్రమములో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,మాజీ సర్పంచ్.సతార్ల జయ చంద్రారెడ్డి.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిగా సర్పంచ్ బి లక్ష్మి నామినేషన్



**కృష్ణ డిసెంబర్/3 (ప్రజాజ్యోతి)**

స్థానిక సర్పంచ్ పదవికి బిఆర్ఎస్‌బిపార్టీ తరఫున పోటీ చేస్తున్న బి. లక్ష్మి నేడు అధికారికంగా తన మొదటి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, మహిళా నామినేషన్ అనంతరం బి. లక్ష్మి మాట్లాడుతూ,
"గ్రామ అభివృద్ధే నా లక్ష్యం. స్వచ్ఛమైన పాలన, మంచినీటి సమస్య పరిష్కారం, రహదారి పనులు, మహిళల స్వయం ఉపాధి బలోపేతం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటాను" అని తెలిపారు. బిఆర్ఎస్ నేతలు ఆమె అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ,"మురహాదొడ్డి గ్రామ అభివృద్ధికి బి. లక్ష్మి సరైన నాయకత్వం అందించగలరు" అని పేర్కొన్నారు.
గ్రామ ప్రజల్లోనూ ఈ నామినేషన్‌పై చురుకైన చర్చ జరిగింది. ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకునే నేపథ్యంలో సర్పంచ్ పదవికి పోటీ మరింత హోరాహోరీగా మారే అవకాశాలు ఉన్నాయని స్థానికులు భావిస్తున్నారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో మొదటి రోజు నామినేషన్లు ఎంపీడీవో, ఆదర్శ్ గౌడ్

**చిన్నంబావి డిసెంబర్ 3 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండలం కేంద్రంలో సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 2025 లో భాగంగా సర్పంచ్ పదవికి అభ్యర్థులు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో 9 నామినేషన్లను మొదటి రోజు అందజేయడం జరిగిందన్నారు గ్రామాల వారీగా,వెలగండ సర్పంచ్,1 అమ్మాయిపల్లి,1.చిన్నంబావి,1 వెల్టూరు, 2 కొప్పునూర్, 1 గూడెం.3 అదేవిధంగా ఆయా గ్రామాలకు సంబంధించిన వార్డ్ నెంబర్లు 7 నామినేషన్లను స్వీకరించడం జరిగింది స్థానిక ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ తెలిపారుం

